

గేట్లు తెరిచిన కాంగ్రెస్.. ఖాళీ అవుతున్న బిఆర్ఎస్

వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 06 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

# బస్సులు నిలిపేది ఒకచోట.. షెల్టర్ మరో చోట

**షెల్టర్ లేక బస్ ప్రయాణికుల పాట్లు**
**బస్సుకోసం ఎండలో నిరీక్షణ..**




**ప్రజాపక్షం/ మోత్కూర్ :** బస్ ప్రయాణం లో నేడు పేద,మద్యతరగతి, సామాన్య ప్రజలదే పై చేయి అయినప్పటికీ ఆమాదిరిగా ప్రయాణీకులకు సంబంధిత అధికారులు మౌళిక వసతులు కల్పించడం లేదు.వేసవి ఎండలు అధికమై యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు ప్రాంతాలలో బస్ షెల్టర్లు,బస్టాండు లలో తాగునీటి సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్సుల కోసం ఎండలోనే ఎదురు చూస్తున్న సందర్భాలు ఉన్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వారి తిప్పలు మరీ ఎక్కువయ్యాయి. ఆర్టీసీ అధికారులకు కలెక్షన్ మీద ఉన్న శ్రద్ధ, ప్రయాణికులకు వసతులు కల్పిచడంలో కరువైందని తెలుస్తోంది.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రం, చుట్టూ ఉన్న మండలాలకు, గ్రామాలకు వ్యాపార కేంద్ర బిందువుగా నిలిచి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు ,ప్రయాణీస్తుంటారు. మోత్కూర్ నుండి హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, తొర్రూరు, జనగామ కు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణాలు చేయడం తో ప్రయాణికులకు కోసం, కొత్త బస్టాండులో కాకుండ చెరువు కట్ట, పాతబస్టాండ్, పోతాయిగడ్డ ప్రాంతాలలో బస్సులు నిలుపుతారు. ఈ స్టాప్ ల్లో బస్సులు ఆపుతున్నారు కానీ, ప్రయాణికులకు వసతులు మాత్రం కరువయ్యాయి. బస్ షెల్టర్లు లేకపోగా కనీసం కుర్చోవడనికి బెంచీలు కూడా లేవు, టాయిలెట్స్ కనిపించవు, కనీసం త్రాగునీటి వసతి కూడా లేదని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు.మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రయాణికులకు కనీస వసతులు కల్పించడం లో అటు ఆర్ టి సి అధికారులు, ఇటు మున్సిపాలిటీ అధికారులు విఫలం అయినట్లు తెలుస్తోంది.అధికారుల నిర్లక్ష్యనికి తోడు, ఆర్ టి సి డ్రైవర్లు, బస్షెల్టర్లు నిర్మించిన చోట బస్సులు నిలపక షెల్టర్ లేని వద్ద ఆపుతున్నారని ప్రయాణీకులు చెబుతున్నారు.ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పేరిట ఉచిత ప్రయాణం కల్పించడంతో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగింది. మహిళ ప్రయాణికులు బస్ వచ్చేవరకు నడి రోడ్డు పైనే ఎండలోనే ఎదురు చూడాల్సి వస్తుందని కూర్చొవడానికి, నిలబడడానికి వసతులు లేక, రోడ్ ప్రక్కన షాపుల ముందు నిలబడి, బస్సు ప్రయాణం చేస్తున్నారు. మోత్కూర్ పట్టణంలో గతంలో రోడ్డుపైనే బస్సులు నిలిపే వారని పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని పోతాయిగడ్డ అంబేడ్కర్ చౌరస్తాలో, బస్సులు ఆగినపుడు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.ఈ ప్రాంతంలో బస్సు షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించేందుకు స్థలం అనుకూలంగా లేదని, భువనగిరి వైపు వెళ్లే ప్రయాణికులకోసం, పాత పెట్రోల్ బంకు దగ్గర బస్ షెల్టర్, మరుగు దొడ్లు ఏర్పాటు చేశారు.నల్గొండ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం, వలిగొండ రోడ్లో వున్న పెట్రోల్ బాంక్ సమీపంలో కేవలం మరుగుదొడ్లు ఏర్పాటు చేసినా బస్సు షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించి, సంవత్సరాలు గడిచిన, బస్ స్టాప్ ను మాత్రం అక్కడికి తరలించలేకపోయారు.దీంతో అంబెడ్కర్ చౌరస్థాలోనే ప్రయాణికులకు నడిరోడ్డుపై నే ఎండలో నిలబడక తప్పడం లేదు. మహిళ ప్రయాణికులు మరుగు దొడ్లు అందు బాటులో లేక, చాలా ఇబ్బందిగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ అధికారులు చెరువు కట్ట దగ్గర, పాత బస్టాండ్, పోతాయిగడ్డ వద్ద బస్ షెల్టర్ల నిర్మాణానికి, టాయిలెట్స్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



**బస్సు షెల్టర్ నిర్మించాలి (బయ్యాని రాజు)**



చెరువు కట్ట దగ్గర, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తాలో, బస్సు షెల్టర్ నిర్మించాలి. బస్ కోసం ఎదురు చూసే క్రమంలో ప్రయాణికులు ఎండ తాపానికి గురికావాల్సివస్తుంది. బస్సులు నిలిపేదగ్గర కాదని, బస్ షెల్టర్ వేరేదగ్గర నిర్మించారు. అది నిరుపయోగంగా మారింది. అధికారులు స్పందించి, ప్రయాణికులకు వెంటనే అందు బాటులో కి తేవాలి. త్రాగడానికి నీళ్లవసతి కల్పించాలి.

# రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్చుట కష్టమేనైనా ప్రయత్నిస్తున్నాం

**ఎంఎల్ఎ అనిల్ కుమార్ రెడ్డి**

**ప్రజాపక్షం/భువనగిరి :** రీజనల్ రింగ్ రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని రాయగిరి గ్రామ పరిధిలోని రైతులు నష్టపోకుండా అలైన్మెంట్ మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అనీల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ పనులు పూర్తి చేసి డిపిఆర్ దశలో ఉన్నాయని అన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాయగిరి గ్రామ పరిధిలోని రైతులు నష్టపోకుండా అలైన్మెంట్ మార్చేందుకు కృషి చేస్తుందన్నారు. అలైన్మెంట్ మార్చి రైతులను నష్టపోకుండా కాపాడాల్సిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. తమ హక్కుల కోసం పోరాడిన రైతులకు బేడీలు వేసి జైల్‌లో వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

**పార్లమెంట్ ఎన్నికలలో చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిస్తాం.....**



అతి త్వరలో జరగబోయే పార్లమెంటు ఎలక్షన్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత నిరంకుశ బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించామని అన్నారు. ప్రస్తుత ప్రజాపాలనలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై బిఆర్ఎస్ పార్టీ పిచ్చి కూతలు కూస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విజయకేతనం ఎగరవేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల

తరువాయి 4లో

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**జిల్లా ఎస్‌పి చందనా దీప్తి**



**ప్రజాపక్షం/నల్లగొండః** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రమాదాలు ఎక్కువగా జరిగే నేషనల్ హైవే, స్టేట్ హైవేల పైన యాక్సిడెంట్ ఫ్రోన్,బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రధాన చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, కీలకమైన కూడళ్ళ వద్ద లైటింగ్, స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, బ్లింకింగ్ లైట్స్, బోలర్స్ ఏర్పాటు చేస్తూ, ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన క్షత గాత్రులను దగ్గరలోని హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.

# ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టర్ :** ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతుండడంతో వడదెబ్బల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో వడదెబ్బ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎండల నుండి రక్షణ పొందేందుకు ఖద్దరు దుస్తులు ధరించాలని, చలువ కళ్లఅద్దాలుతో పాటు ఉష్ణోగ్రత ఎక్కువ ఉన్న సమయంలో బయటికి రావద్దని సూచించారు. ప్రజలు వడదెబ్బకు గురైన 108కు సమాచారం అందిస్తే తక్షణమే సిబ్బంది అక్కడికి చేరుకోని వైద్యసేవులు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిటిడివో శంకర్, డిఎం శర్మ, ఏవో సుదర్శన్ రెడ్డి, ఎస్‌సి వెల్ఫేర్ అధికారి లత, డిపిఆర్‌వో రమేష్ కుమార్, డిఎస్‌వో మోహన్ బాబు, డిఎఫ్‌వో రూపేందర్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుక్కగూడ సభతో సత్తా చాటాలి




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తుక్కగూడ సభతో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, పిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర నీ టిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరాభవన్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, జాతీయ నాయకులు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంకగాంధీతలో పాటు కాంగ్రెస్ ప్రముఖులు ఈసభలో పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఈ సభలోనే విడుదల చేస్తారని తెలిపారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని తుక్కగూడ సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కస్తాల శ్రావణ్ కుమార్,గల్లా వెంకటేశ్వర్లు,జక్కులమల్లయ్య,గొట్టె వెంకటరామయ్య,తేజావత్ రాజు నాయక్,వల్లపుదాసు కృష్ణ, కోలపూడి యోహాన్, లచ్చిమల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి బివి రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7న ఆదివారం, 8న అమావాస్య, 9 ఉగాధి పండుగను పురస్కరించుకోని మార్కెట్ యార్డు సెలవు ప్రకటించినట్లు చెప్పారు. యాసంగి సీజన్‌లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుండడంతో రైతులు ధాన్యాన్ని మార్కెట్ తీసుకవచ్చి ఇబ్బందులు పడొద్దని సూచించారు. తిరిగి మార్కెట్ ఈనెల 10న పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు.

## దేవాలయంలో గోమాతకు పూజలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం గోమాతకు గోపూజా కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు, మనోహర చార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.అదే విధంగా ఆలయంలో 18వ సహస్త్రనామ ఫలపుషార్చన కార్యక్రమాన్ని,వెండి ఆవుకు అభిషేకం వంటి పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు,దీవెల వెంకటేశ్వర్లుసత్యావతి, ములుగు రాజశేఖర్‌గాయత్రి, ఆలయ సిబ్బంది, భకకతులు పాల్గొన్నారు.

## పిల్లాయిపల్లి-జూలూరు రోడ్డును ప్రారంభించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కొన్ని మండలంలో సంవత్సలుగా పెండింగ్లో ఉన్న పిల్లాయిపల్లి జూలూరు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్‌తో కలిసి పెద్దగూడెం ముఖ్య కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. శుక్రవారం ఆయన నివాసంలో కలిసి గత ప్రభుత్వంలో ఈ రోడ్డు అమలు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చొరవ చూపి ఈ రోడ్డుకు మోక్షం కలుగజేయాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ కాంట్రాక్టరును త్వరలో పనులు ప్రారంభం చేయాలనీ పాత బిల్లులను వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారనీ చెప్పారు. కలిసివారిలో నాయకులు పక్కిరు మల్లారెడ్డి, నర్సిరెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# డా. బాబు జగ్జీవన్‌రామ్‌కు ఎంఎల్‌ఎల నివాళులు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్/దేవరకొండ :**బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భువనగిరి లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకై మనం అందరం కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీపీ నరాల నిర్మల, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ నాయకుడు దొనకొండ రాములు, బిస్కుంట్ల సత్యనారాయణ, ఎండి మజర్, నక్కల ఆదినారాయణ, మహిళా అధ్యక్షురాలు స్వాతి, వెంకటరమణ, గ్యాస్ చిన్న, నరసింహ, బాలరాజు, చిక్కుల వెంకటేష్ బెండ శ్రీకాంత్ స్వామి, యాదగిరి, యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం :** దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం డా. బాబు జగ్జీవన్‌రామ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. బాబు జగ్జీవర్‌రామ్ మహానీయుడని సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమర యోధుడు భారత మాజీ ఉప ప్రధానిగా నిరుపేదల కొరకు సేవలు ఎన్నో చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షులు వెంకటేష్, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ తగిలి కారు దగ్ధం

**ప్రజాపక్షం/ఆలేరు :** అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కారు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆలేరు ఎస్సై వెంకట శీను తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ గోపాల్ పుర్‌కు చెందిన సోలేటి సుధాకర్ రెడ్డి తన స్నేహితుడు మైలగాని కుమారస్వామికి చెందిన ఆల్టో కార్ వరంగల్ నుండి హైదరాబాద్‌కు ఉదయం 6.30 నిమిషాలకు తన భార్య షోలేటి రేవతి సబితతో కలిసి బయలుదేరారు కందిగడ్డ తండ సమీపంలో కారు ఓవర్ స్పీడ్‌గా వెళ్లడంతో డివైడర్ను దాటుకుంటూ అవతలి వైపు రోడ్డు దాటి గుంతలో పడిపోగా కారులో మంటలు చెలరేగాయి. కారు పూర్తిగా అగ్నికి ఆహూతి కావడంతో కారు డ్రైవర్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 100కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలు అయిన సబితను హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం





సంఘటనపై కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేస నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామదేవతల పండగలు విశిష్టమైనవి : ప్రభుత్వ విప్



ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : తెలంగాణలో గ్రామ దేవతలకు అత్యంత ప్రాధాన్యత ఉందని గ్రామ దేవతల పండగల నిర్వహణ తెలంగాణ సంస్కృతిని చాటి చెబుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బుడిగె పెంటయ్య,ఇంజ నరేష్, బింగి రమేష్, బత్తెం బాలరాజు, నమిల మహేందర్ గౌడ్, చల్లూరు చిన పోచయ్య, బల్ల యాదేష్, డొంకెన భాస్కర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో గ్రీన్‌ఉడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్ సిల్వర్ మెడల్ సాధించారు.శుక్రవారం గోల్డ్‌మెడల్ సాధించిన నున్నగొప్పుల జయవర్షన్‌రెడ్డి,గొల్ల గోపు గౌతమ్‌కృష్ణ, సిల్వర్ మెడల్ సాధించిన శ్రీవర్షిత్, గొల్ల గోపు హర్షిత్,బ్రౌన్‌మెడల్ సాధించిన కీర్తనిరూప్‌లకు మెడల్స్ అందించి అభినందించారు.కార్యక్రమంలో గ్రీన్‌ఉడ్ స్కూల్ యజమాన్యం తుమ్మ మర్రెడ్డి,రాజారెడ్డి, కృష్ణారావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సభకు భారీ సంఖ్యలో తరలిరావాలి

**ప్రజాపక్షం/నాంపల్లి;** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నేడు నిర్వహించి జన జాతర భారీ బహిరంగ సభకు నాంపల్లి మండలం లోని ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి శుక్రవారం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఛలో తుక్కుగూడ సభకు తరలివెళ్ళడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పూల వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య, మండల సోషల్ మీడియా కార్యదర్శి ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.



## జన జాతర సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావం పూరించేందుకు కాంగ్రెస్ పార్టీ శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో తలపెట్టిన ఛలో తుక్కుగూడ జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పది లక్షల మందితో నిర్వహించే ఈ సభకు మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.



## మతతత్వ బిజెపిని ఓడించండి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** భారత దేశాన్ని మతం మత్తులోకి దించుతూ ప్రజాస్వామ్యంను మంట కలుపుతూ అధ్యక్ష తరహా పరిపాలనా అందించే దిశగా పావులు కదుపుతున్న మతతత్వ బిజెపిని ఓడించాలని, సిపియం అభ్యర్థిని గెలిపించాలని భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి ఎండి జాంగీర్ అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి విలేఖరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు రేగు సిద్దయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బొలగాని జయరాములు, సిఐటియు అధ్యక్షులు కొల్లూరి ఆంజనేయులు, రోమన్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు పాండు రోజువారి వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలపాయ్యాడు. దీంతో తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు పాండును రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులి భిక్షం, తదితరులు సైదులును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాండుకు మెరుగైన వైద్య అందించాలని వైద్యులను కోరారు. రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం ప్రమాదాల నివారణకు గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించి ప్రాణాలను కాపాడాలన్నారు. ఎక్స్‌గ్రేషియాను నెలరోజుల లోపు చెల్లించాలని కోరారు.

## తలంబ్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మునగాల:** శ్రీరామ నవమి సందర్భంగా టిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో అందజేయనున్న ముత్యాల తలంబ్రాలను ప్రతి ఒక్కరు బుక్ చేసుకోవాలని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ హర్ష కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో భద్రచలం రాముల వారి కళ్యాణ తలంబ్రాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముల వారి తలంబ్రాలు ఇంటింటికి చేర్చాలనే ఉద్దేశ్యంతో ముత్యాలతో కూడిన తలంబ్రాలను కేవలం 151 రూపాయలకే అందజేస్తున్నట్లు తెలిపారు. రాముల వారి కళ్యాణానికి వెళ్లలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తలంబ్రాలు బుక్ చేయాలనుకునే వారు ఆర్టీసీ కార్గో కోదాడ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజశేఖర్ ను, మునగాల కార్గో ఏజెంట్ (95025 06646), ఆర్టీసీ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఈనెల 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధికార ప్రతి నీలం రమేష్, జిల్లా కార్యాలయం కార్యదర్శి ఉడుత భాస్కర్ తెలిపారు. శుక్రవారం భువనగిరిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మున్సిపాలిటీలో ,గ్రామాలలో కార్యకర్తలు, నాయకులు వారి వారి ఇండ్లపై జండా ఎగరవేయలని కోరారు. గత పది సంవత్సరాలు నుండి నరేంద్ర మోడీ చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించాలని తెలిపారు. మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రతి బూతులు 370 ఓటు బ్యాంకును టార్గెట్‌గా చేసుకొని ప్రతి ఒక్క కార్యకర్త తన విధిగా బూతు స్థాయిలో పనిచేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం

**ప్రజాపక్షం/ సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనపురి కాలనీ సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ మంత్రి, టిపిసిసి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి వైద్యులను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా మృతి చెందిన కుటుంబాలు, గాయాలైన చికిత్స పొందుతున్న వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ అనంతుల యాదగిరి, నాయకులు శబరి తదితరులు ఉన్నారు.

## ఆస్క్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడః** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ( ఆస్క) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, టిఎస్ఆర్జెసీ పోటీ పరీక్షలకు ఇస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆస్క అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు.శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఎంఎస్ కళాశాలలో ఆస్క శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. 2012 నుండి ఆస్కలో ఉచిత శిక్షణ పొంది ఎందరో విద్యార్థులు పాలిటెక్నిక్, టిఎస్ఆర్జెసీలు పూర్తిచేసి ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. వేలాది ఫీజులు కట్టి కోచింగ్‌కు వెళ్లలేని పేదలకు ఆస్క ఉచితంగా ఇచ్చే శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. పేదరికంపండి కష్టపడి చదివి ఉన్నత విద్యలు పూర్తిచేసి ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన విషయ నిపుణులు ఆమె అభినందించారు.ఉచిత శిక్షణకు హజరయ్యే విద్యార్థులకు మెటీరియల్ ఇతర ఖర్చులకు కుడుముల స్వామిదాస్ కుమారుడు రవి రూ.15వేలు,కలకొండ వెంకటరత్నం 5వేల విరాళంగా అందచేశారు. నిర్వాహకులు మాతంగి ప్రభాకర్‌రావు



మాట్లాడుతూ పేద మధ్యతరగతి పిల్లల భవిష్యత్తు కోసం సమయాన్ని వెచ్చించి సంస్థకు సహకరిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కోర్సు డైరక్టర్ ఎలమర్తి శౌరి, కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, బొడ్డు హుస్సేన్,ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రమేష్, నందిపాటి సైదులు, జొన్నలగడ్డ ప్రసాద్, కిరణ్, దేవుడు, పి.వెంకటేశ్వర్లు, అమరబోయిన గోపి, కిరణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు సత్యాగ్రహ దీక్ష



**ప్రజాపక్షం/భువనగిరి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు భువనగిరి కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లి ఎన్నికల్లో మెనిఫోస్టోలో రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ.15000, ఇస్తాం అని చెప్పిన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకోకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుంటే రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, ఏక్కడి అక్కడ రాస్తారోకోలు చెస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కిసాన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతు కూలీలకు 12000, కౌలు రైతులకు రూ.15000, ఎంఎస్‌పి క్రింద రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవిందర్,పడాల శ్రీనివాస్, వట్టిపల్లి, దాసరి మల్లేశం, కడమంచి రమేష వాట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్,పట్నం శ్రీనివాస్, ఏల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏన్నం శివకుమార్, ఊట్కూరి అశోక్ గౌడ్, చందా మహేందర్ గుప్తా, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, రంగారెడ్డి,దలిత మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శ్యాం సుందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వైజయంతి కార్యాలయ కార్యదర్శి ఉడుత భాస్కర్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,యువమోర్చ జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, మహిళ మోర్చ అధ్యక్షులు మాదూరి, కార్యకర్తలున్నారు.

## పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/దేవరకొండ;** నమ్మదగిని సమాచారం మేరకు శుక్రవారం దేవరకొండ మండలంలోని సభవత్ తండాకు వెళ్లగా సభవత్ కొండల్ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 17 క్వింటాల పిడిఎఫ్ బియ్యం అక్రమంగా తరలించేందుకు రంగం సిద్ధం చేయగా పోలీసులు అట్టి బియ్యంను స్వాదీనం చేసుకొని సివిల్ సప్లై డీటి హన్మంతు శ్రీనివాస్‌గౌడ్‌కు తెలిపి కొండల్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ నర్సింహులు తెలిపారు.

## 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష




**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 07 ఆదివారం నిర్వహించే మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో భాగంగా డిండి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి ప్రవేశ విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశ విద్యార్థులకు మధ్యాహ్నం 02 గంటల నుండి 04 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందు సెంటర్‌కు రావాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నాబార్డ్ డిడిఎం



**ప్రజాపక్షం/శాలిగౌరారం :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని శాలి లింగోటం, రామగిరి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ వినయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ధాన్యం కొనుగోలు చేయబడుతుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ డైరెక్టర్ నిమ్మల కృష్ణమూర్తి గౌడ్, కోక గీత, నిమ్మల మల్లయ్య, సంకటి శంకర్, తాందారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర సభకు భారీగా జన సమీకరణ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** నేడు హైద్రాబాద్ తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు మోటకొండూరు మండలం నుండి బారీగా జన సమీకరణ చేస్తున్నట్లు మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని సంజీవ రెడ్డి కోరారు.

## మదర్ బాబా ఉర్సు ఉత్సవాలు



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో జిందేశా మదర్ బాబా ఉర్సు ఉత్సవాలను పూజారి బొడ బాబు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై టెంకాయ కొట్టి పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం పిరిలకు దట్టికట్టి మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధమల అశోక్, మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య, పార్టీ నాయకులు వట్టెపు సత్యనారాయణ, డప్పు కళాకారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తంగళ్ళపల్లి రవికుమార్

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలం పచ్చర్లపబోడు తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్యా నాయక్ మనుమరాలు తేజస్విని రాకేష్ నాయక్ వివాహం శుక్రవారం భువనగిరిలో జరిగింది. అలాగే భువనగిరి పట్టణంలోని బ్రాహ్మణవాడకు చెందిన గాజుల అంజలి రవి కూతురు నిఖిత రాజుల వివాహం భువనగిరిలో జరిగింది. ఈ వివాహాలకు పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మోలుగు లక్ష్మయ్య, పచ్చల జగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్వోత్తంరెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి తగ్గ తనయుడిగా యువ నాయకులు, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్‌లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా జనరల్ ఆసుపత్రిలో కౌన్సిలర్ బైరు శైలేందర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోత్తంరెడ్డి రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి, జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, అనంతుల యాదగిరి, నాయకులు చింతమళ్ళ రమేష్, చెంచల శ్రీనివాస్, అబ్దుల్ రహీం, గడ్డం వెంకన్న, రావుల రాంబాబు, కుందమళ్ళ శేఖర్, గండూరి రమేష్, ఆలేటి మాణిక్యం, గాజుల రాంబాయమ్మ, నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ నిత్యావసర సరుకుల అందజేత



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యా కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ముస్లిం 100 కుటుంబాలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది లాగా ఈ సంవత్సరం కూడా రంజాన్ పండుగ సందర్భంగా తన సొంత నిధులతో నిత్యవసర సరుకులను అందజేశామని తెలిపారు. రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. అనంతరం ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎస్.కె యాకూబ్, ఎస్.కె జాంగిర్, ఎస్.కె అహ్మద్, ఎస్కే కరీం, ఎస్కే షరీఫ్, ఎస్.కె రెహమాన్, రషీద్, నాయకులు వరిగంటి రమేష్ గౌడ్, రాంపల్లి అరుణ్ కుమార్, పండుగ కిరణ్, సోమన నగేష్, బొమ్మారం బాలరాజు, ర్యాకాల నరసింహ, ఉడుత రాజు, బిట్కూరి లక్ష్మ ణ్, బిట్కూరి బాలరాజ్, దేవునూరి బాలయ్య, బిట్కూరి బిక్షపతి, వరిగంటి విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావం, ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసేందుకు శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఛలో తుక్కుగూడ బహిరంగ సభను జయప్రదం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్ శుక్రవారం పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్య నాయకులు రాబోతున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతులు పండించిన పంట దళారుల పాలు



**ప్రజాపక్షం/గుండాల;** ఆరుగాలం కష్ట పడి రైతులు పండించిన పంట తీర కోతలు కోసి వాటిని అమ్మి సోమ్ము చేసుకుందామనే లోపే దళారుల రూపంలో రైతులకు చిల్లి గవ్వ మిగిలే పరిస్థితి లేదని, పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల సమయానికి ప్రారంభించకపోవడం, తేమ శాతాన్ని చూపుతూ నెమ్మది చేయడం మూలానా రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్న తరుణంలో దళారులు ఇదే అదునుగా చేసుకొని రైతుల వద్ద నుండి ధాన్యాన్ని బస్తాకు రెండు కిలోల తరుగు, రెండు శాతం కమిషన్ల పేరుతో సాగానికి సగం దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు, ప్రభుత్వం స్పందించిన కొనుగోలు కేంద్రాలలో రైతుల తీసుకువచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా రైతులను దోచుకుంటున్న దళారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## దర్గా గంధం ఉత్సవాలల్లో పాల్గొన్న బీర్ల



**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ సమీపంలోని పూజారి బోడ బాబు జిందేషా మాదార్ బాబా దర్గాలో గంధం ఉత్సవాలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బీర్ల ఐలయ్యని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య, పార్టీ నాయకులు సత్యనారాయణ, రమేష్, డప్పు కళాకారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత




**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొని ఎక్కువ ధరకు అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు నార్కట్ పల్లి ఎస్ఐ అంతి రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. భువనగిరి మండలం పచ్చల బట్టు తండాకు చెందిన గుగులోతు కిరణ్ అనే వ్యక్తి నార్కట్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి తన ఆటోలో కొండపాక గూడెం నుండి కోళ్ల ఫామ్ కు అధిక ధరకు అమ్ముటకు వెళ్తుండగా నార్కట్‌పల్లి ఎస్ఐకి నమ్మదగిన సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి కొండపాక గూడెం గ్రామానికి వెళ్లి ఆటోలోని పిడిఎస్ బియ్యం పట్టుబడి చేసి పిఎస్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నియామకం



**ప్రజాపక్షం/డిండి;** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన లట్టుపల్లిశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికకు సంబంధించిన నియమాక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎ ంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి జానారెడ్డి, ఎంఎల్‌ఏ బాలునాయక్‌లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కార్యదర్శిగా శేఖర్‌రెడ్డి ఎన్నికపట్ల కందుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లవెల్లి దామోదర్‌రెడ్డి, కోటేశ్వర్, శ్రీను, బుచ్చిరెడ్డి, అశోక్, సత్యనారాయణ, లక్ష్మ య్య, శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు

**ప్రజాపక్షం/కోదాడః** ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బడే సాహెబ్, మండల విద్యాధికారి ఎం.డి సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెద్ద మసీద్‌లో కోదాడ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫార్త్ విందును వారు ప్రారంభించి మాట్లాడారు. మండు వేసవిలో ముస్లిం సోదరులు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతం కావాలన్నారు. ఇఫ్తార్ విందులతో ఐక్యత సోదర భావాలు పెంపొందుతాయన్నారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన బాధ్యులను అభినందించారు.కార్యక్రమంలో షేక్ జాఫర్,జాకీర్, షేక్ సిద్ధిక్, షేక్ జానిమియా, చందా శ్రీనివాసరావు, షఫీ,మజాహర్ అల్లాబకాష్, పీర్ సాహెబ్, అబ్దుల్ సత్తార్, హబీబ్, ఖాసీం, అతహర్ మౌలానా పాల్గొన్నారు.




## తండ్రికి తగ్గ తనయుడు సర్వోత్తంరెడ్డి



**ప్రజాపక్షం/చివ్వెంల:** మాజీ మంత్రి, పిసిసి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డిలా కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయడంలో రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి తండ్రికి తగ్గ తనయుడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్పిటి చింతలమళ్ళ రమేష్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్వోత్తంరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమీర్, మైనార్టీసెల్ మండల అధ్యక్షులు జాఫర్ ఖాన్, నాయకులు కొణతం అప్పిరెడ్డి, నద్యాల సోమిరెడ్డి, లింగారెడ్డి, వేముల చిన్న, వీరబోయిన సైదులు, జంపాల అంజయ్య, చాంద్, మహేష్, సుధాకర్, వీరన్న, లలిత, బిప్‌సింగ్, సోమాని, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

**ప్రజాపక్షం/డిండి;** డిండి గ్రామ మాజీ సర్పంచ్, డిండి మత్స్యకార సొసైటి చైర్మన్ మేకల సాయమ్మ కాశన్న దంపతులు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ , పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంఎల్‌ఏ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు మరో 150 మంది పార్టీలో చేరినట్లు శుక్రవారం వారు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు రైతు సత్యాగ్రహ దీక్ష




ప్రజాపక్షం/దేవరకొండ; బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని శనివారం దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్ద శనివారం ఉదయం 9 గంటలకు రైతు సమస్యలపై రైతు సత్యాగ్రహ దీక్ష భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంఎల్‌ఏ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ శ్రేణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు, పార్టీ అన్ని విభాగాల నాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, రైతు సమన్వయ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు.

## రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్చుట కష్టమేనైనా ప్రయత్నిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అమలులో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు చిన్ననీటి కాల్వలపై చిన్నచూపు చూడడంతోటే రాష్ట్రంలో కరువు కాటకాలు తాండవిస్తున్నాయని విమర్శించార. రానున్న రెండు సంవత్సరాలలో బునాదిగాని, పిల్లాయిపల్లి కాల్వలను పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామన్నారు. భువనగిరికి మంచి రోజులు రానున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్టేడియం ఏర్పాటు చేసేందుకు భూసేకరణ జరుపుతున్నామని, అదేవిధంగా భువనగిరి కోటను రూ.69 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోచంపల్లిని క్రాఫ్ట్ విలేజిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లుగా కుంభం అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపిపి నరాల నిర్మల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేశ్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుని ఆశయాలను సాధించాలి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,రాజకీయవేత్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి శ్రీనివాస్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**ప్రజాపక్షం/చింతపల్లి :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. వింజమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అఖండ భారతావనికి ఉపప్రధానిగా జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికీ ఆయన చేసిన కృషి అజరామరం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలె యాదయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, ఏర్పుల డావలయ్య, పోలె చంద్రశేఖర్, ఆరెకంటి భార్గవ్, పోలె చిన్న, పోలె సైదులు, ఆరెకంటి విజయ్‌కుమార్, ఆరెకంటి కోటి, ఏర్పుల అర్జున్, ఏర్పుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** భారత మాజీ ఉప ప్రధాని భారత రత్న బాబుజగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అనేక అటుపోట్లను తట్టుకొని ఉజ్జివించాడని, స్వాతంత్ర్యం సిద్ధించాక కార్మిక శాఖ మంత్రిగా పదవిని చేపట్టి కార్మికుల భద్రతకు విశేష కృషి చేశారని అన్నారు. భారత ఉప ప్రధానిగా ఎన్నికైన తొలి దళిత వ్యక్తి అని, నిజానికి ప్రధానమంత్రి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కొందరి దురహంకారానికి బలయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు దూళిపాళ ధనుంజయనాయుడు, రాపోలు నవీన్‌కుమార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, ఇంజమూరు మల్లయ్య, వెంకటయ్య, వరికొప్పుల నాగేశ్వరరావు, వెంకట్, బట్టు మధు, కర్రి సత్యనారాయణ, సతీష్ రెడ్డి, తక్కనపల్లి నాగార్జున, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు 117వ జయంతిని ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్, దుబ్బ దానయ్య, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, కందుల అంజయ్య, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస గౌడ్ , జానకి రాములు, మల్లం వెంకటేశం, స్వరూపంగా గణేష్, కదిరేని స్వామి, సలిగంజి బిక్షపతి, బొడిగె సుదర్శన్, మంటి రమేష్, మంటి లింగయ్య, మంటి శంకర్, పల్లెర్ల రామచంద్రం, రాపోలు పవన్ కుమార్, పోలేపాక బిక్షపతి, పోలేపాక మత్స్యగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆలేరు :** ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు సురేష్, మాజీ ఎంపిటిసి ఆనంద్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, ఉపాధ్యక్షులు సంగి స్వామి, మండల అధికార ప్రతినిధి నరేష్, సీనియర్ నాయకులు రత్నాకర్, శ్రీను, మురళి, రాములు, లాజర్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి :** ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌లో యాదాద్రి జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు ఐ.శ్రీనాథ్ బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి ఉత్సవాలలో పాల్గొని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ ఆపరేషన్ భువనగిరి మల్లికార్జున్, డిఈఈ టెక్నికల్ శ్రీనివాస్ చారి, స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా ప్రెసిడెంట్ ఎంఆర్.రవీందర్, జిల్లా సెక్రెటరీ బి.రాజేశ్వర్, డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.జైపాల్, డివిజన్ సెక్రెటరీ వి.శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ భువనగిరి డివిజన్ నాయకులు, ఏఈలు, ఈడీలు, 1104 జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, 327 జిల్లా రీజినల్ సెక్రటరీ కే.శ్రీనివాస్, బిసి జిల్లా ప్రెసిడెంట్ బొబ్బిలి మురళి, విద్యుత్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నూతనకల్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 177వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శశికళ, సూపరింటెండెంట్ రామకృష్ణ, మల్లయ్య, వెంకటలక్ష్మి, హరిత, శ్యామల, స్వరూప, నవీన్, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బాపూజీ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ తిన్న వయసులోనే చట్టసభల్లో ప్రవేశించి విశేషమైన పరిపాలన రాజకీయ అనుభవంతో దేశానికి ఎనలేని సేవలు చేసిన బాబూజీ జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. దేశం ఎదుర్కొన్న అనేక అధ్యాయక పరిస్థితులలో చారిత్రాత్మకమైన విధాన నిర్ణయాల రూపకల్పన అమలులో బాపూజీ పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సుధాకర్ వీరస్వామి, శ్రీనివాస్ డా. వగ్గు సైదులు, హరి, తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను మునగాల తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి తహసిల్దార్ ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాధారెడ్డి, రామారావు, సంజీవరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం /నల్లగొండటౌన్ :** స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి అరుంధతీయ మేధావుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌జి కాలేజీ ఎదుట నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కార్మికుల కొరకు కర్షకుల కొరకు ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప మేధావి అని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్, బాకి యాదగిరి, సురారం ఆంజనేయులు, అంజయ్య,డేవిడ్,మనిరాజ్ మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు వారధులు కావాలని పలు యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, బాబు జగ్జీవన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్ల నాగేశ్వర్, గౌరవ అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, 4వ వార్డు కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, పోతగల్ల దానయ్య,కరగల్ల కుమార్, కుక్క స్వామి, పోతగల్ల శ్రీనివాస్, పెద్దల బాబు, పెద్దల నరసింహ, యాదయ్య, కుక్క రమేష్, కుక్క దానయ్య, పోతగల్ల మల్లేష్, కుక్క కుమార్, గుర్రు బిక్షపతి, కుక్క బాలరాజు, ముటపూరం రవి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలో పిఆర్‌టియూ ఆధ్వర్యంలో భారత తొలి ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిఆర్టీయూ నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త, రాజకీయవేత్త, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటుగా వివిధ పదవులు నిర్వహించిన వ్యక్తి భారతదేశ మాజీ ఉపప్రధాని డా.బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నార్కట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పూలమాలవేసి నార్కట్ పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారత దేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు.



**ప్రజాపక్షం/నాంపల్లి;** అణగారిని వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు, ఒక వైపు దేశ స్వతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని సమరం సాగించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్‌రామ్ అని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డా. జగ్జీవన్‌రామ్ నిర్మాణ విగ్రహ కమిటి చైర్మన్ ఏదుళ్ళ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ బతికి ఉన్నంత కాలం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, మండల అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు ఇరిగి సుధాకర్, ఎస్ఐ లచ్చిరెడ్డి, అడ్వకేట్ కోరే శ్రీనివాస్, యాదయ్య, రవి, నరసింహా, రవి, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేములపల్లి :** బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శుక్రవారం గ్రామ యువకులందరూ కలిసి స్వతంత్ర సమరయోధుడు మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ నెంబర్ మెరుగు జానీ మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే,మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజివిప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను ఈ దేశ ప్రజలు ఎన్నటికి మరిచిపోరన్నారు.




**ప్రజాపక్షం/కోదాడః** పట్టణంలో యూటిఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు.